# మరో దీపావళి

**--అవధానుల సుధాకరరావు**

మురికినిండిన ఆ ఇరుకు వీధి — ఒక్కసారిగా మున్సిపాలిటీ వారి 'కటాక్షా'నికి నోచుకుందంటే అందు క్కారణం వారికి విధి నిర్వహణపట్ల ప్రేమపుట్టికాదు, ప్రజలకి సౌకర్యం కల్పించాలనే చిత్తశుద్ధి అంతకంటే కాదు. తీసుకుంటున్న జీతభత్యాలకి న్యాయం చేయాలన్న కోరికవల్ల... అని చెప్పినా అందమైన అబద్ధమే అవుతుంది. తెల్లవారేసరికల్లా వీధి మొత్తాన్ని శుభ్రం చేసి, అద్దంలా కళకళ్లాడేట్లు చెయ్యడానిక్కారణం —

'అమాత్యుల'వారి ఆగమనం.

పోలీసులు కూడా ప్రత్యక్షమయ్యారు పొద్దున్నే.

'నేతాజీ యువజన సంఘం' ప్రథమ వార్షికోత్సవాన్ని ప్రారంభించడానికి యువజన సంక్షేమ శాఖామాత్యులు నక్కజిత్తుల శఠగోపం గారు మందీ మార్బలంతో అట్టహాసంగా బయల్దేరారు.

'సైరన్' మోతల్తో బుర్రు, బుర్రుమంటూ పదికార్లు సందు, గొందుల్లోంచి సాగిపోతూంటే — ముదుసలులు సైతం ముక్కు మీద వేలేసుకున్నారు.

'మైకు'ని చూడగానే మైమరచి, 'సైకం'లో పడే రాజకీయ నాయకుల సహజ లక్షణం శఠగోపానికీ వుంది. అందుకే, ఉపన్యాసం ఇవ్వడానికి ఉత్సాహంగా లేచాడు.

"పెద్దలకు దండాలు, పిల్లకాయలకి శుభాకాంక్షలు..." అంటూ మొదలెట్టాడు.

"యువకుల జాబితాలో నాకిప్పుడు చోటులేకున్నా యువతరం అంటే రక్తం ఉప్పొంగుతుంది. యువశక్తి'ని సక్రమంగా వినియోగించుకోగల్గితే — దేశాన్ని అభివృద్ధి పథంవైపు నడిపించొచ్చు..." చప్పట్లతో సభ మార్మోగింది. మెళ్లో వున్న బరువైన పూలదండని సవరించుకుంటూ, కాస్సేపటి తర్వాత కొనసాగించేడు —

"యువకుల్లారా! ఇప్పుడు బాగా చదువుకోవడమే మీ కర్తవ్యం. దేశానికి పేరుప్రతిష్ఠలు తేండి. ఉజ్వల భవిష్యత్తుని పొందండి..." హర్షధ్వానాల వర్షం కురిసింది. మళ్లీ కొద్దిసేపాగి— "మిత్రులారా! నా ఉపన్యాసం ముగించబోయే ముందు ఓ చిన్న ముచ్చట.

విద్యార్థి దశలో రాజకీయాలు అవసరమా? కాదా? ఈ విషయంలో నా సొంత అభిప్రాయం ఏమంటే — కేవలం అవగాహన ఏర్పరచుకోవడమే తప్ప — అందులో తలదూర్చడం, జోక్యం చేసుకోవడం అనవసరం.

చదువుకునేప్పుడు — అన్య విషయాల గురించి ఆలోచించకండి. సెలవు..." చేతులెత్తి నమస్కరిస్తుండగా, ఓ మూలనుంచి 'ఢాం' అనే శబ్దం విన్పించింది.

సభలో కలకలం... గందరగోళం.

సమయానికి 'బాడీగార్డు' పక్కకు లాగబట్టిగాని లేకపోతే శఠగోపం పని 'ఢాం'! ఆయన గుండెల్లోకి చొచ్చుకు పోవలసిన బుల్లెట్ — గోడలోకి దూసుకుపోయి, రంధ్రం చేసింది. మంత్రిగార్ని సురక్షితంగా కారులో కూర్చోబెట్టారు. తృటిలో ప్రాణాపాయం తప్పినందుకు గుండె ఇంకా వేగంగా కొట్టుకుంటోంది.

"వెనుకా, ముందు చూడకుండా వాణ్ణి బాగా 'సత్కరించండి' ఆనక ఏమన్నా జరిగితే నేను చూసుకుంటాను" సి.ఐతో అన్నాడు, కారు కదిలే ముందు.

అప్పటికే ఆ ఆగంతకుణ్ణి అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.

'ఇంటరాగేషన్' పేరుతో రెండురోజులపాటు తీవ్రమయిన చిత్రహింసలకి గురిచేశారు.

పోలీసులు 'థర్డ్ డిగ్రీ' ముందు యమలోకంలో శిక్షలైనా 'ఇంతేనా' అన్పిస్తాయి.

ఆ స్థితిలో కూడా... అంత శారీరక బాధననుభవిస్తున్న తరుణంలో కూడా — అంతకుమించి అతన్ని ఒకే ఒక్క అంశం ఏడిపిస్తోంది — 'ఆ గుంటనక్క తప్పించుకోవడం — తను కాల్చిన తుపాకీ గుండు — వాడి గుండెని చీల్చి వుంటే...' ఈ శిక్షని ఆనందంగా అనుభవించి వుండేవాడు. ఉరికంబం ఎక్కడానికైనా సిద్ధపడి వుండేవాడు.

అతన్ని కొట్టి, కొట్టి అలసిపోయిన 'ఖాకీ'లు — 'మందు'కొట్టడంలో మునిగిపోయారు. బూతులు

**తండ్రిమాటలకి చాలా కోపమొచ్చింది శివాజీకి. ఏం ప్రయోజనం? నిరుద్యోగి ఇవన్నీ పట్టించుకోక, నిర్లజ్జగా బతికితేనే ఈ మాత్రమైనా జరుగుతోంది.శివాజీకిఅభిమానంఎక్కువ.**

కాని, శివాజీకి అభిమానమెక్కువ. ఎవరేమాటన్నా సహించలేడు. 'డిగ్రీ' పూర్తిచేసి ఆరేళ్ళయింది. గోల్డ్ మెడలిస్టు. అందరూ మెచ్చుకునేవారేకాని, ఏ చిన్న ఉద్యోగానికీ ఎన్నుకోలేదు.

ఎత్తుగా, లావుగా బలిష్టంగా వుంటాడు.




మాట్లాడుకుంటున్నారు. మాంసం ముక్కలు తింటూ, పగలబడి నవ్వుకుంటున్నారు.

'సెల్'లో అతను దీనంగా మూలుగుతున్నాడు. నిన్నట్నుంచి దాహంతో తపిస్తున్నాడు.

ఒంట్లో ఏ అవయవమూ స్వాధీనంలో లేదు.

పెదవి చిట్లి రక్తం కారుతోంది.

కన్ను, ముక్కు వాచిపోయాయి. కాలు, చెయ్యి ఏమాత్రం కదిల్చినా ప్రాణం పోయినంత బాధ.

ఇంతకీ ఎవరతను? ఈ స్థితికెలా వచ్చాడు?

అసలు అతని 'బ్యాక్‌గ్రౌండ్' ఏమిటి...?

"వేలకివేలు పోసి చదువు చెప్పించడమే కాక ఇంకా ఎంతకాలం పోషించాలయ్యా నిన్ను...? రిటైరైన తండ్రి మీద ఆధారపడి బతుకుతున్నందుకు నీకసలు సిగ్గుగా లేదూ...?"

తండ్రి మాటలకి చాలా కోపమొచ్చింది శివాజీకి. కాని, ఏం ప్రయోజనం? నిరుద్యోగి ఇవన్నీ పట్టించుకోక, నిర్లజ్జగా బ్రతికితేనే ఈ మాత్రమైనా జరుగుతోంది.

పెరిగిన గడ్డం. చింతాక్రాంతమైన మనసు. చింతనిప్పుల్లా ఉండే నేత్రాలు... ఇదీ అతని బాహ్యస్వరూపం.

ఏదో ఒక 'పని' సంపాదించుకోవాలనే ఆరాటంలో ఉన్న శివాజీ పాలిట 'వరం'లా 'ఎలక్షన్ల' సీజనొచ్చింది. 'మాజీ' ఎమ్మెల్యే శఠగోపం ఈసారి ఎలాగైనా నెగ్గి, తాజాగా మళ్లీ అసెంబ్లీలోకి అడుగుపెట్టాలని ఎంతో ఇదైపోతున్నాడు. ఎందరెందర్నో చేరదీస్తున్నాడు. ఏమేం చేయాలో అవన్నీ చేస్తున్నాడు.

మంచి శక్తి, సామర్థ్యాలున్న యువకులుకావాలి... అన్న ప్రకటన విని వెళ్లాడు శివాజీ.

"అనుభవం లేదంటున్నావు. నువ్వేం పనికొస్తావయ్యా మాకు?" ఎగాదిగా చూస్తూ అన్నాడు శఠగోపం.

శివాజీకి రోషమొచ్చింది.

"ఒకే ఒక్క అవకాశం ఇవ్వండి. సరైన వనరులు కల్పిస్తే కనుక — కనీసం పదివేల మెజారిటీతో మిమ్మల్ని గెలిపిస్తాను" ధీమాగా చెప్పాడు. ఆ మాటకే శఠగోపం ముఖం మతాబులా వెలిగింది.

ఆ కుర్రాణ్ణి తక్కువగా అంచనా వేయకూడదనుకున్నాడు. "ఒప్పుకున్నాను. ఈ క్షణంనుంచి నువ్వు నా కుడిభుజానివి. నా మంది, మార్బలం అంతా నీకప్పగిస్తున్నాను. మాకు విజయం దక్కిందా నుకో నీ లైఫ్ కూడా మారిపోతుంది.

"మిస్టర్ శివా! వెళ్ళిరా..." అంటూ భుజం తట్టాడు. అలా మొదలయిందతని సరికొత్తజీవితం.

అదొక తపస్సు. ఇల్లు, వాకిలి మరిచేడు. రేయింబవళ్లు తిరిగేడు. ఎత్తులకి పై ఎత్తులు వేసాడు.

'రౌడీయిజం' చేసాడు. రక్తంతో చేతులు తడుపుకున్నాడు. ఏం చేసినా — పదకొండువేల ఆధిక్యతతో శఠగోపంకి సీటు దక్కించాడు.

"ఈ గెలుపు నీదేనయ్యా" కౌగిలించుకుని ఉక్కిరిబిక్కిరి చేశాడు.

"శివా! మన ఉనికి గట్టిపడాలంటే — నాకో మంత్రి పదవి అవసరం..." అన్నాడు చేతులు పట్టుకుని.

"మీరు విశ్రాంతిగా వుండండి..."

ఉద్యమాలు... ఊరేగింపులు...

విజ్ఞాపన పత్రాలు... పేపరు ప్రకటనలు...

"ప్రజా నాయకుడు శఠగోపంగార్కి మంత్రి పదవి కేటాయించాలి..." అనే నినాదం నలువైపుల్నుంచి వెల్లువెత్తింది.

ఆ పథకం ఫలించి — మొదటి విడత మంత్రివర్గపు జాబితాలో శఠగోపం పేరు చోటుచేసుకుంది.

"శివా! నువ్వు 'రాజ్‌భవన్'కి రా! ఊరేగింపు ఘనంగా ఉండాలి. నా 'బ్యాకింగే'మిటో అందరికీ తెలవాలి..."

"అలాగే..."

ఇరవై మోటారు సైకిళ్లు, బారులు తీరిన కార్లు, లారీల్లో జనం...

"శఠగోపంగారూ! వర్ధిల్లాలి!!

ప్రజాబంధువు — జిందాబాద్" నినాదాలతో జంటనగరాల వీధులు హోరెత్తిపోయాయి.

'క్యాబినెట్ హోదా'నందుకున్న శఠగోపంకి — ఇక శివ అనవసరమయ్యాడు. కనెక్షన్ 'కట్' చేసి పారేసాడు.

మంత్రి పదవంటే అధికారం. అంటే ధన సంపాదనకి లైసెన్సు. ఫైళ్ల మీద అతను పెట్టే ప్రతి సంతకం కరెన్సీ కట్టలవుతోంది. కాస్త తీరిక దొరికితే విందులు, వినోదాలు.

ఎంతో ప్రయత్నిస్తేగాని శఠగోపంని కలుసుకోలేకపోయాడు శివ.

"ఏంటి...?" ముఖం చిట్లించి అడిగేడు.

"నేనెవరో గుర్తున్నానా?" సూటిగా ప్రశ్నించేడు శివ.

"ఏంట్రా ఆ పోజు? టైం వేస్టు చెయ్యక — విషయం చెప్పు..." విసుక్కున్నాడు.

అతని మనసు గాయపడింది.

"మీరింతలా మారిపోతే — ఏం చెప్పమంటారు సార్...?" వేదనగా అన్నాడు శివ.

"నీ బాకీ ఏమన్నా ఎగ్గొట్టానా? ఎందుకలా గింజుకుచస్తున్నావ్...? అర్థమయింది. నిన్ను మెచ్చి కిరీటం పెట్టలేదనా...?

చూడూ! విస్తరాకులో భోంచేస్తాం. దానవసరం అంత వరకే.

ఆకలి తీర్చిందనే 'సెంటిమెంటు'తో దాన్ని మడిచి, జేబులో దాచిపెట్టుకోంగా...!

చెత్తకుండీకే చేరుకోవాలి — ఏ ఎంగిలాకయినా..." శివాజీ గుండె డైనమేటులా పేలింది.



ముఖ్యం

"ఒకమ్మాయిని ప్రేమించాలంటే ముందు చూడాల్సిందేమిటి?" అడిగాడు శేఖర్.

"కాళ్ళకు చెప్పులున్నాయా? లేవా?" ఠక్కున చెప్పాడు శ్రీధర్.

—పి.సీతారామారెడ్డి (నాగినేనిప్రోలు)

ఆ క్షణమే మనసులో అనుకున్నాడు — ఒరేయ్ రాక్షసుడా! అవకాశం దొరికితే నిన్ను వదల్ను. లేకుంటే నాలాంటి ఇంకెందరో అమాయకుల్ని నీ స్వార్థ రాజకీయానికి, ఎదుగుదలకి పావుల్లా వాడుకుంటావ్...

అప్పట్నుంచి అవకాశం కోసం ఎదురుచూస్తూ, చివరికిప్పుడు ఓ విఫలయత్నంలో పోలీసుల చేత చిక్కేడు.

* * *

ఆర్నెల్ల అనంతరం—

శివాజీ జైలు శిక్షాకాలం పూర్తయింది ఆ రోజుతో.

జైల్లోంచి బయటికొస్తుంటే ఓ అపురూప దృశ్యం కన్పించింది.

శఠగోపం లోపలికెళ్తున్నాడు — 'ఖైదీ' అవతారంతో. శివాజీ మనసు తేలిగ్గా అయిపోయింది.

"హలో మాజీ మంత్రిగారూ!" ఆగి, పలకరించేడు. "నిజంగా ఇవాళ చాలా మంచి రోజు. శుభదినం. నేను విడుదలవుతున్నందుకు కాదు. మీరు లోపలికి వెళ్తున్నందుకు.

అనుకుంటాంగాని — పైన దేవుడున్నాడు. ఎవర్నెక్కడ ఉంచాలో ఆయనకి బాగా తెలుసు.

పేపర్లో చదివేను మీ ఘనకార్యం. ఉద్యోగం ఇప్పిస్తానని ఓ ఆడకూతురి శీలం దోచుకుని చివరికామెను అడ్డు తొలగించుకోవడానికి నిండు ప్రాణాన్నే బలిగొన్నారట కదా!

ఉసురు, ఆ అమ్మాయి ఉసురు చివరికి మీకీ గతి పట్టించేయి.

న్యాయస్థానాలపట్ల నాకిప్పుడు చెప్పలేనంత గౌరవాభిమానాలు ఏర్పడ్డాయి.

ఆరేళ్లు. చాలా సుదీర్ఘకాలం కదూ!

దీపావళి పండుగ వారం క్రితమే అయిపోయింది కదూ! కాని, ప్రజలు ఆ రోజు "మరో దీపావళి"ని అంతకుమించిన ఆనందోత్సాహాలతో జరుపుకుంటారు. నీలాంటి నేరాల నరకాసురుడు కారాగారానికి పోవడం లోకానికంతటికీ పర్వదినమే. వెళ్ళిరా!" ఆత్మవిశ్వాసంతో ముందుకి కదిలేడు శివాజీ. ✱



బీ రెడీ

"నాకు మైఖేల్ జాక్సన్ అంటే ఎంతో ఇష్టం! అతని ఆటపాటల ముందు, నా ఆట పాటలు ఒట్టి దిగదుడుపే! అతని క్రేజ్‌కి పడిచచ్చే వాళ్ళెందరో వూహించలేం" అంటోంది తన్మయత్వంలో శ్రీదేవి.

—ఉమా—మార్య—హరి

